News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :262 | ఖమ్మం | శనివారం నవంబర్ 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఎకరాకు రూ.10 వేల పరిహారం



- నీట మునిగిన ఇంటికి రూ.15 వేలు, నిరాశ్రయులైతే ఇందిరమ్మ ఇళ్లు
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఇస్తాం
- తుపానుతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం: సీఎం రేవంత్‌రెడ్డి
- వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- ఏడు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో హనుమకొండలో సమీక్ష

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. నీట మునిగిన ఇంటికి రూ.15 వేలు, నిర్వాసితులైతే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విషయాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. శుక్రవారం ఆయన వరంగల్, హనుమకొండ నగరాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో.. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. హనుమకొండలోని సమ్మయ్యనగర్, కాపువాడ, వరంగల్ పోతననగర్‌లలోని ముంపు ప్రాంతాల్లో కాలినడకన తిరిగి.. బాధితులను

వివరాలు 2లో..

## వరద ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం రాష్ట్రంలోని వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన బేగంపేట విమానాశ్రయం నుంచి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి హెలికాప్టర్‌లో బయలుదేరారు. సిద్దిపేట, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో సర్వే నిర్వహించారు. వరదలకు దెబ్బతిన్న పంట పొలాలు, జలమయమైన నివాస ప్రాంతాలను హెలికాప్టర్ నుంచి వీక్షించారు. అనంతరం హనుమకొండలో దిగి అక్కడ పర్యటించారు.



## హస్తం పార్టీ డిపాజిట్ కోల్పోతేనే 6 గ్యారంటీల అమలు

### భారత రాష్ట్ర సమితి భయంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి

### జూబ్లీహిల్స్‌లో ప్రజలు ఇచ్చే తీర్పుతో కాంగ్రెస్‌కు బుద్ధి రావాలి

### షేక్‌పేట రోడ్ షోలో కేటీఆర్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ కోల్పోతేనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలు అమలవుతాయని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఆపద మొక్కులకు పోతోందని, ఇన్నిరోజులు గుర్తుకురాని మైనార్టీలు, ప్రభుత్వ ఉద్యోగులు, సినీ కార్మికులు తదితరులకు ఏదో చేస్తామని మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రెండేళ్లయినా కాంగ్రెస్‌కు ముస్లిం మైనార్టీల సంక్షేమం గుర్తుకురాలేదని.. ఈ ఎన్నికలో భారత రాష్ట్ర సమితి భయంతో హడావిడిగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా తొలిరోజు శుక్రవారం షేక్‌పేట రోడ్ షోలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరఫున కేటీఆర్ ప్రచారం నిర్వహించారు. భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "జూబ్లీహిల్స్ మళ్లీ కొడుతున్నాం, ఇక్కడ గెలుపు

వివరాలు 2లో..

## డీప్‌ఫేక్‌పై ఆందోళన వ్యక్తం చేసిన చిరంజీవి

- డీప్‌ఫేక్ టెక్నాలజీ పెద్ద గొడ్డలిపెట్టు అన్న చిరంజీవి
- తాను కూడా డీప్‌ఫేక్ బాధితుడినేనని వెల్లడి
- ఫిర్యాదు చేయగానే తెలంగాణ పోలీసులు వేగంగా స్పందించారని కితాబు

వివరాలు 2లో..



## నక్సలిజం మూలాలను పెకలిస్తాం.. కాశ్మీర్ మొత్తం భారత్ లో కలపాలన్నది పటేల్ ఆకాంక్ష



ఢిల్లీ: దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించిందని, దానిని మూలాలను పెకలిస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజ రాత్లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని ప్ర సంగించారు. స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసిన మహా నీయుడు పటేల్ అన్నారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైందని అన్నారు.

వివరాలు 2లో..

# కలుషితాహారంతో 86 మంది విద్యార్థులకు అస్వస్థత



గద్వాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని ధర్మవరం బీసీ వసతిగృహంలో ఆహారం కలుషితమై 86 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వసతిగృహంలో మొత్తం 125 మంది విద్యార్థులు ఉండగా... శుక్రవారం 110 మంది హాజరయ్యారు. రాత్రి భోజనాలయ్యాక 9 గంటల తర్వాత 86 మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. వసతిగృహం సిబ్బంది, పోలీసులు వారిని అంబులెన్స్‌లో గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం విద్యార్థులు కోలుకుంటున్నట్లు కోదండాపురం ఎస్సై మురళి తెలిపారు.

వివరాలు 2లో..

## అజారుద్దీన్ అనే నేను..



- మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్.. అల్లా పేరు మీద ప్రమాణం
- రాజ్‌భవన్‌లో అజారుద్దీన్ ప్రమాణం
- ప్రమాణస్వీకారం చేయించిన రాష్ట్ర గవర్నర్
- హాజరైన రేవంత్ రెడ్డి, మంత్రులు

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. అల్లా పేరు మీద అజారుద్దీన్ ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో

వివరాలు 2లో..



## ఆడబిడ్డలకు ఉచిత బస్సు వద్దంటారా?

- పీజేఆర్ మరణిస్తే.. ఉప ఎన్నికలో కేసీఆర్ పోటీ అభ్యర్థిని నిలిపారు
- భాజపా కేంద్రమంత్రులు నయాపైసా తెచ్చారా?
- ఉప ఎన్నిక ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మైత్రీవనం కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడి



భారత రాష్ట్ర సమితికి ఓటడిగే హక్కు లేదు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ సమస్యలను పట్టించుకోలేదు. రెండుసార్లు మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ డ్రైనేజీ ఇబ్బందులు పరిష్కరించలేదు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భారత రాష్ట్ర సమితి నాయకులతో కుమ్మక్కై నగరాభివృద్ధికి మోకాలడ్డుతున్నారు. జూబ్లీహిల్స్ ప్రచార సభల్లో సీఎం

వివరాలు 2లో..

## సీనియర్లకు కీలక పదవులు.. సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌కు కేబినెట్ హోదా



- తెలంగాణ సర్కార్ కీలక నియామకాలు
- ప్రభుత్వ సలహాదారుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనాప రంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీలోని ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలకు కేబినెట్ హోదాతో కూడిన ముఖ్యమైన పదవులను కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. రామకృష్ణరావు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు

వివరాలు 2లో..

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

- ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం
- పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు
- రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి

వివరాలు 2లో..



## రూ.10 వేల పరిహారం.. రైతుల్ని అవమానించడమే



తుపాను కారణంగా నష్టపోయిన రైతులు, ఇళ్లు నీట మునిగి సర్వం కోల్పోయిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారంపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచం దర్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎకరానికి రూ.10వేల పరిహారం అందిస్తామనడం రైతులను అవమానించడమేనని ధ్వజమెత్తారు. ఖమ్మంలో మున్నేటి వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి ఆయన పర్యటించారు. బాధితుల

వివరాలు 2లో..

# ఎకరాకు రూ.10 వేల పరిహారం

- మొదటి పేజి తరువాయి

పరామర్శించారు. ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

**అధికారుల అలసత్వాన్ని ఉపేక్షించం**

హనుమకొండ కలెక్టరేట్‌లో ఏడు జిల్లాల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. వర్షాలు, వరద నష్టాలపై తక్షణమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. గొర్రె చనిపోతే రూ.5 వేలు, గేదె, ఆవు మృతి చెందితే రూ.50 వేల పరిహారం ఇచ్చేలా ప్రతిపాదించాలన్నారు. ఇసుక మేటలు వేసిన చోట నష్టం అంచనా వేయాలని ఆదేశించారు. విపత్తుల సందర్భంలో కేంద్రం నుంచి నిధులను రాబట్టుకోవాలంటే నిర్దిష్టమైన విధానంలో నివేదికలు సిద్ధం చేసి, సకాలంలో పంపాలన్నారు. ఈ విషయంలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని సీఎం హెచ్చరించారు. వాతావరణంలో మార్పులతో తరచూ క్లౌడ్ బరస్ట్ సమస్య ఎదురవుతోం దన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. నష్టం వివరాల సేకరణలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు. సమన్వయలోపంతో సమస్యలు పెరుగుతున్నా యని, అన్ని శాఖలూ దీన్ని సరిచేసుకోవాలని సూచించారు. నాలాల కబ్జా విషయం చర్చకు రాగా ముఖ్యమంత్రి స్పందిస్తూ.. 'నాలాలపై ఉన్న కబ్జాలను తొలగించాల్సిందే. ఎంతటి వారినైనా వదలొద్దు. అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకెళ్లాలి. శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. స్మార్ట్ సిటీలో చేపట్టాల్సిన పనులపై నివేదికలు తయారు చేయాలి. ఇందుకోసం సమన్వయ కమిటీని వేసుకుని చురుగ్గా వ్యవహరించాలి' అని సూచించారు.

**సీఎం పర్యటన సాగిందిలా...**

సుమారు రెండున్నర గంటల పర్యటనలో సీఎం తొలుత హనుమకొండలోని సమ్మయ్యనగర్‌లో వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. రేకుల షెడ్డులో ఉంటున్న డబ్బాల లత, సలేంద్ర రమాదేవిల ఇళ్లలోకి వెళ్లి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల పుస్తకాలు, సర్టిఫికెట్లు, నిత్యావసరాలు, ఇతర సామగ్రి మొత్తం వరదలోనే కొట్టుకుపోయాయని బాధితులు వివరించారు. సీఎం స్పందిస్తూ.. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు రెండు పడక గదుల ఇళ్లు ఇప్పించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి సూచించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించాలని కలెక్టర్ స్నేహ శబరీష్‌ను ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కేయూ వంద అడుగుల రోడ్డు నుంచి గోకుల్‌నగర్ మీదుగా కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో సమ్మయ్యనగర్ వద్ద నాలా కుంగి కొట్టుకుపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు.

అనంతరం హనుమకొండ అలంకార్ సెంటర్ నుంచి కాపువాడ కాలనీకి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. భద్రకాళి మత్తడి ద్వారా పెద్ద ఎత్తున వరద రావడంతో కాపువాడ, స్మార్ట్‌సిటీ కాలనీలు మునిగాయని, మత్తడి నాలా విస్తరించాలని ప్రజలు కోరారు.

తర్వాత వరంగల్‌లోని పోతననగర్ ముంపు కాలనీని సీఎం సందర్శించారు. భద్రకాళి చెరువు కట్ట, నాలాను పరిశీలించారు. 15 ఏళ్లుగా ముంపు సమస్య ఉందని స్థానిక మహిళ తెలిపారు. నాలాను విస్తరించి, చుట్టూ గోడలు కడితే శాశ్వత పరిష్కారం ఉంటుందని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సూచించడంతో.. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌ను సీఎం ఆదేశించారు. సీఎం పర్యటన, సమీక్షలో ఎంపీలు బలరాంనాయక్, కడియం కావ్య, విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, బండా ప్రకాశ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, ప్రత్యేక ముఖ్యకార్యదర్శి అర్విందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు ఉచిత బస్సు వద్దంటారా?

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే.. ఆటో కార్మికులకు అన్యాయం జరుగుతోందంటూ కేటీఆర్, హరీశ్‌రావులు నిందలు వేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారు ఎర్రగడ్డ, బోరబండ గల్లీల్లో ఆటోల్లో తిరుగుతూ ఆడబిడ్డలకు ఉచిత బస్సు వద్దంటున్నారా?అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా వెంగళరావునగర్, ఎల్లారెడ్డిగూడలో కాంగ్రెస్ శుక్రవారం రాత్రి నిర్వహించిన ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి అజారుద్దీన్, నవీన్ యాదవ్ మీకు సేవకులుగా ఉంటారన్నారు.“మా వాళ్లు దుర్మార్గులు.. రూ.వేల కోట్లు దోచుకున్నారంటూ మీ ఇంటి ఆడబిడ్డే చెబుతోంది. ఆమె ఊర్లు పట్టుకు తిరుగుతుంటే కనికరం లేదు.. మాగంటి సునీతపై సానుభూతి చూపించండి అంటున్నారు.. 2007 ఎన్నికల్లో పీజేఆర్ గుండెపోటుతో మరణిస్తే...ఇతర పార్టీలు అభ్యర్థిని నిలబెట్టకపోతే పోటీ అభ్యర్థిని నిలబెట్టారు కేసీఆర్. అందుకే మనకోసం, మనతో ఉండే వాడు నవీన్‌యాదవ్‌ని ఎన్నుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తోంటే బిల్లారంగాలు దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోనూ ఇదే తరహా ఉప ఎన్నిక వచ్చింది. అక్కడా కన్నీళ్ల ముసుగులో గెలవాలని చూశారు. అభివృద్ధి కావాలని అక్కడి ప్రజలు మా పార్టీ అభ్యర్థి శ్రీగణేశ్‌ని గెలిపించారు. ఆయన ఏడాదిన్నరలోనే సుమారు రూ.4వేల కోట్లు తన నియోజకవర్గానికి మంజూరు చేయించుకుని, కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడుతున్నారు. తెలుగువారి గుండెల్లో గూడుకట్టుకున్న మహానటుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని మైత్రీవనం కూడలిలో ఏర్పాటు చేస్తాం.

**నగరాభివృద్ధికి మోకాలడ్డుతున్నారు**

భారత రాష్ట్ర సమితి, భాజపాలది ఫెవికాల్ బంధం. భారత రాష్ట్ర సమితి అవయవదానం చేసినట్టు ఓట్లు బదిలీ చేస్తే గెలిచి కేంద్రమంత్రులయ్యారు కిషన్‌రెడ్డి, బండి సంజయ్. పార్లమెంట్ ఎన్నికల్లో భాజపాని 8 స్థానాల్లో భారత రాష్ట్ర సమితి గెలిపించింది. ఇద్దరు మంత్రులు, ఆరుగురు ఎంపీలు కేంద్రం నుంచి నయాపైసా తెచ్చారా? ఉప ఎన్నిక రాగానే ఎన్నడూ రాని కిషన్‌రెడ్డి ఇక్కడ వాలిపోయారు. మెట్రో రెండోదశను అడ్డుకుంటోంది ఆయన కాదా? మా మీద కార్పెట్ బాంబులు వేస్తామంటున్నారు..అక్కడ పాకిస్థాన్ తంతే ఏమీ చేయలేదు. ఇక్కడ బాంబులు వేస్తారా? మాగంటి కుటుంబంపై నాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. మూడుసార్లు గెలిచినా ఈ ప్రాంతం అభివృద్ధి కానప్పుడు.. నాలుగోసారి గెలిస్తే మేలు జరుగుతుందా? 2023లో అజారుద్దీన్‌ను కాంగ్రెస్ పార్టీ ఇక్కడ బరిలో నిలిపింది. ఆయన గెలిస్తే తప్పకుండా మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చాం. మాట ప్రకారం అజారుద్దీన్‌ని మంత్రిని చేసి జూబ్లీహిల్స్‌లో ప్రచారానికి వచ్చా. ఇక్కడి పేదవాళ్లకు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత అజారుద్దీన్‌ది. నవీన్‌యాదవ్‌ని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు

# హస్తం పార్టీ డిపాజిట్ కోల్పోతేనే 6 గ్యారంటీల అమలు

- మొదటి పేజి తరువాయి

పక్కా, మెజార్టీ ఎంతో తేలాల్సి ఉంది. రెండేళ్లలో ఒక్క హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు.. ఆ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతున్నారు? హామీల గురించి అడిగితే రేవంత్‌రెడ్డి దబాయిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో 4 లక్షల మంది ఓటర్లు కాంగ్రెస్‌కు బుద్ధి చెబితే రాష్ట్రంలోని 4 కోట్ల మందికి మేలు జరుగుతుంది. ఇక్కడ చిత్తుచిత్తుగా ఓడిస్తేనే ఆ పార్టీకి బుద్ధి వచ్చి హామీలన్నీ అమలవుతాయి” అని కేటీఆర్ అన్నారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే తానేం చేయకపోయినా వీళ్లు మళ్లీ తనకే ఓటేస్తారని రేవంత్‌రెడ్డి అనుకుంటారని హెచ్చరించారు.

**కేటీఆర్ రోడ్‌షోకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు**

**రెండేళ్లలో రాష్ట్రాన్ని పాతాళానికి దిగజార్చిన రేవంత్**

“కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి కొట్లాడితే ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. అనతికాలంలోనే దేశంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా తీర్చిదిద్దారు. రెండేళ్లలోనే రేవంత్‌రెడ్డి పాతాళానికి దిగజార్చారు. రేవంత్.. అరచేతిలో స్వర్గం చూపి.. అడ్డగోలు హామీలు ఇచ్చి రైతాంగం నుంచి ప్రతి వర్గాన్నీ వంచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి ఒక్కటంటే ఒక్క కారణముందా? ఒక్క ఆడబిడ్డకైనా నెలకు రూ.2,500 వచ్చాయా? పెన్షన్ రూ.4 వేలు అందాయా? ఆడబిడ్డలకు స్కూటీలు వచ్చాయా? తాగునీటిని మేము ఉచితంగా అందించాం.. ఇప్పుడు బిల్లులు ఇస్తున్నారు. పేదలకు పథకాలు ఇచ్చే తెలివిలేదు.. కనీసం మా పథకాలను కొనసాగించే విజ్ఞతా లేదు.

**హైడ్రాతో ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?**

మా హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,500, నగరంలో లక్ష డబుల్ బెడ్ ర

రూం ఇళ్లు ఇచ్చాం.. రెండేళ్లలో ఒక్క ఇల్లయినా కాంగ్రెస్ ఇచ్చిందా? ఇళ్లు ఇవ్వకపోగా హైడ్రా పేరుతో గూడు లేకుండా చేశారు. ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా? హైడ్రా పేరుతో బుల్డోజర్‌లు పంపిస్తుండడంతో రియల్ ఎస్టేట్ కుప్పకూలింది. కాంగ్రెస్ విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి పూర్తిగా దిగజారిపోయింది. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రాష్ట్రం నుంచి పరిశ్రమలు పక్క రాష్ట్రానికి తరలిపోతున్నాయి. మైనార్టీలకు సబ్‌ప్లాన్, మైనార్టీల సంక్షేమానికి రూ.4 వేల కోట్లు ఏమైనట్లు” అని కేటీఆర్ ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# రాజధాని పనులపై 15 రోజులకోసారి సమీక్షిస్తా

మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాల్నీ పక్కాగా పాటించాలన్నారు. ఇంకా కొన్ని సంస్థలు అవసరమైన మేరకు కార్మికుల్ని, యంత్రాల్ని మోహరించలేదని, అవి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. రాజధాని పనులకు గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుత్తేదారులకు జాప్యం లేకుండా నెలకోసారి బిల్లులు చెల్లించాలని సూచించారు.

**రైతులు ఇబ్బంది పడకుండా చూడండి**

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు కేటాయించిన స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై సీఎం ఆరా తీశారు. ఇంకా 2,471 మంది రైతులకు స్థలాలు రిజిస్టర్ చేయాల్సి ఉందని పురపాలకశాఖ మంత్రి నారాయణ వివరించారు. చిన్నచిన్న సాంకేతిక, వ్యక్తిగత అంశాల వల్ల అవి పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. సమస్యలు పరిష్కరించి వేగంగా స్థలాల రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. త్వరలో రాజధాని రైతులతో సమావేశమవుతానని చెప్పారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంత ప్రాధాన్యతనిస్తామో గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకూ అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో స్థలాలు తీసుకున్న సంస్థలు వాటి భవనాల్ని ఐకానిక్‌గా నిర్మించేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమరావతి ప్రపంచశ్రేణి నగరంలా కనిపించాలంటే ఆకాశ హర్మ్యాలుండాలని అభిప్రాయపడ్డారు. సమావేశంలో సీఆర్‌డీఏ, ఏడీసీ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, గుత్తేదారు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నక్సలిజం మూలాలను పెకలిస్తం.. కాశ్మీర్ మొత్తం భారత్ లో కలపాలన్నది పటేల్ ఆకాంక్ష

మొదటి పేజీ తరువాయి

దానిని తామూ సమర్థిస్తామని చెప్పారు. స్వాతంత్ర్య, గణతంత్రది నోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్ ను జరుపుకొంటున్నామని చెప్పారు. భా రతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని, విభజన శక్తుల కు దూరంగా ఉండాలని అన్నారు. కాశ్మీర్ మొత్తాన్ని భారత్లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదని, పటేల్, అం బేద్కర్ ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిం దని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్ లో కొంత భాగాన్ని పాకి స్థాన్ ఆక్రమించిందని చెప్పారు. ఈ కారణంగా కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొందని తెలిపారు. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించిం దని, ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందని చెప్పారు. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదుల కు తెలిసిందని చెప్పారు. అక్రమవల సదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుందని అన్నారు. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దా మనిమోదీ అన్నారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని చెప్పారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్ ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

## సీనియర్లకు కీలక పదవులు.. సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌కు కేబినెట్ హోదా

- మొదటి పేజి తరువాయి

(గవర్నమెంట్ అడ్వైజర్)గా నియమించారు. అదేవిధంగా, మంచిర్యాల ఎమ్మెల్యే కె. ప్రేమ్‌సాగర్ రావుకు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ (సివిల్ సప్లైస్ కార్పొరేషన్) ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు పదవులకు కేబినెట్ హోదా కల్పించడం గమనార్హం.కొంతకాలంగా మంత్రివర్గంలో చోటు కోసం ఈ ఇద్దరు సీనియర్ నేతలు ఎదురుచూస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో, వారిని సంతృప్తిపరిచేందుకే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి అనుభవాన్ని ప్రభుత్వానికి ఉపయోగించుకోవడంతో పాటు, పార్టీలో వారికి సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నియామకాలు చేపట్టినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తాజా ఉత్తర్వులతో ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లయింది.

## డీప్‌ఫేక్‌పై ఆందోళన వ్యక్తం చేసిన చిరంజీవి

డీప్‌ఫేక్ టెక్నాలజీ సమాజానికి ఒక పెద్ద గొడ్డలిపెట్టుగా మారుతోందని మెగాస్టార్ చిరంజీవి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాను కూడా డీప్‌ఫేక్ బారిన పడ్డానని, కొం దరు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలు సృష్టించారని ఆయన వెల్లడించారు. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా తెలంగాణ పోలీసులు ఈరోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనర్‌తో కలిసి 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, డీప్‌ఫేక్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.“డీప్‌ఫేక్ అనేది చాలా ప్రమాదకరమైనది. నా ఫొటోలను మార్ఫింగ్ చేసిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనార్ ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసును సీపీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉంది. ప్రజలకు వారు అండగా నిలుస్తున్నారు” అని చిరంజీవి తెలిపారు.

పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని, అయితే దానితో పాటు వచ్చే ముప్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ధైర్యంగా పోలీసులను ఆశ్రయించండి. ప్రభుత్వాలు ఈ సమస్యపై దృష్టి సారించి కఠినమైన చట్టాలు రూపొందించాలి” అని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతకుముందు

మాట్లాడుతూ, 560 సంస్థానాలను ఏకం చేసి దేశానికి 'వన్ నేషన్' అనే గొప్ప వరాన్ని అందించిన మహనీయుడు సర్దార్ పటేల్ అని చిరంజీవి కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, దార్శనికత అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## అజారుద్దీన్ అనే నేను..

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర కేబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.ప్రమాణస్వీకారం పూర్తయిన అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, నేతలు అజారుద్దీన్‌కు

శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా మధ్యాహ్నం 12:25 గంటలకు ప్రారంభమైన

ఈ కార్యక్రమం కేవలం 9 నిమిషాల్లోనే ముగియడం గమనార్హం. మరోవైపు, అజారుద్దీన్ కు ఏ శాఖ కేటాయిస్తారనే విషయం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

:అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది.ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## రూ.10 వేల పరిహారం.. రైతుల్ని అవమానించడమే

- మొదటి పేజి తరువాయి

సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... “కంటితుడుపు చర్యలతో ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోంది. వాస్తవ నష్టానికి అనుగుణంగా పరిహారం చెల్లించాల్సిందే. వరద నీరు చేరిన మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. సత్తుపల్లిలో భాజపా నాయకులపై కేసులు పెట్టించి రాజకీయ ఒత్తిళ్లతో విచారణ చేస్తున్నారు” అని ఆరోపించారు. నేతలు గోలి మధుసూదన్‌రెడ్డి, డి.వాసుదేవరావు, నెల్లూరి కోటేశ్వరరావు, శ్రీలతరెడ్డి, రాఘవరావు, ప్రవీణ్‌కుమార్ ఆయన వెంట ఉన్నారు.

## మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం సీనియర్ నేత సామినేని రామారావు రాజకీయ హత్యకు గురికావడంపై డిప్యూటీ సీఎం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.




**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి**
దోషులను చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.
కలుషిత హింసా రాజకీయాలకు తావు లేదని డిప్యూటీ సీఎం అన్నారు.
శాంతి భద్రతలపై ఖమ్మం పోలీస్ అధికారులను సీరియస్‌గా హెచ్చరించిన డిప్యూటీ సీఎం, క్లూస్ టీం, స్నిఫర్ డాగ్స్, సైబర్ టీం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అన్ని మార్గాలను ఉపయోగించి దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు.
సీనియర్ నేత సామినేని రామారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి మరియు సంతాపాన్ని తెలియజేశారు.
రామారావు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, పూర్తిస్థాయిలో ఆదుకుంటానని భరోసా ఇచ్చారు డిప్యూటీ సీఎం

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా

● ఎస్సై చైతన్య రెడ్డి అధ్యక్షతన




**అక్టోబర్ 31 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతినీ పురస్కరించుకొని 2 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2014లో ఏక్తా దివస్‌ను ప్రారంభించింది, ఇది ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 న నిర్వహించడం జరుగుతుంది, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని, దేశ వ్యాప్తంగా జరుపుకుంటూ ఐక్యత, సమగ్రత, భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది అన్నారు, అన్ని సంస్థానాలు విలీనం చేసి, ఉక్కు మనిషి గా పేరు ప్రతిష్టలు పొందాడు అని వారు తెలిపారు, ఈ కార్యక్రమం లో సంఘ చేగుంట ఎస్సై చైతన్యకుమార్ కుమార్ రెడ్డి, చేగుంట పట్టణ సేవకులు, అయిత పరంజ్యోతి, చేగుంట
పిఏసి.ఎస్ చెర్మన్ అయిత రఘు రాములు, ఏఎస్ఐ శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు, మెదక్ తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ ఎస్టీయూ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పెంటా గౌడ్, మనోహర్ రావు, వారాల నర్సింలు, లైన్స్ క్లబ్ సభ్యులు రాంచంద్రం, లింగమూర్తి,సంజీవ్, ప్రశాంత్, సంతోష్, చంద్ర శేఖర్, చేగుంట పోలీస్ సిబ్బంది, సత్తయ్య, రాజు, రమేష్, వెంకటేష్, విఠల్, మహేష్, బ్రమ్మం, లక్ష్మణ్, సత్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు,

## సామినేని రామారావు మృతికి కారణమైన నిందితులను కటినంగా శిక్షించాలి: డా.కోట రాంబాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
సామినేని రామారావు మృతికి కారణమైన నిందితులను వెంటనే శిక్షించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు అన్నారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా వారి సేవలు మరువలేనివని ఆయన అన్నారు. గొప్ప నాయకుడిని మధిర ప్రజానీకం కోల్పోయిందని, అలాంటి మంచి నాయకుడికి ఇలాంటి మరణం రావడం చాలా బాధాకరమని అన్నారు. వారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.....

# కుల దుహంకరణ సమాజానికి, సవాళ్లు

● సివిల్ రైట్స్ ఉల్లితిమ్మాయిపల్లిలో



**అక్టోబర్ 31 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల్ తాసిల్దార్ శివప్రసాద్, ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ కార్యక్రమం, వివరాల ప్రకారం చేగుంట మండలం ఉల్లితిమ్మాయిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ కార్యక్రమం శు క్రవారం నాడు నిర్వహించారు, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, మరియు మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్సీ కులానికి చెందిన వారిని కులం పేరుతో దూషించిన మరియు దేవుని గుడిలోనికి రాకుండా అడ్డుపడిన అలానే కులం పేరుతో దుర్భాషలు మాట్లాడిన వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాస్టీస్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిజమే అని తెలిస్తే వారి పై కేసు చేసి జైలుకు పంపించడం జరుగుతుంది,అలానే గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరఫున 50 వేల రూపాయలు నగదు మరియు, పై చదువుల కొరకై ఆర్థిక స్తోమత లేకపోతే విదేశాలకు వెళ్లాలి అనుకుంటే వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వ ఇవ్వడం జరుగుతుంది అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో, చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ చైతన్యకుమార్ రెడ్డి, మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ కొత్తపల్లి రమేష్, ఉల్లి తిమ్మాయిపల్లి జిపిఓ భాస్కర్ గ్రామ సెక్రెటరీ స్వాతి, గ్రామ పెద్దలు, నర్సింహా రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజయ్య, రాములు, కే సత్యనారాయణ, ఎ సత్యనారాయణ, కే సత్యనారాయణ, రాకేశ్, సంతోష్, నర్సింలు, రవి రామస్వామి, మల్లేష్, రాజుకుమార్, ప్రేమ్ కుమార్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు,

## మొగిలిపాక చెరువు నుండి అలుగు పోస్తున్న సందర్భంగా సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో జిల్లా నాయకులు ముద్దసాని రాంచంద్రారెడ్డి సమక్షంలో జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో.
ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, చిత్రపటాలకు మొగిలి పాక గ్రామ రైతులు చెరువు నిండిన సందర్భంగా చెరువు అలుగు దగ్గర పాలాభిషేకం నిర్వహించినారు.
జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.
బునాదిగాని కాలువ నుండి రైతులకు నీరు అందించడానికి గత రెండు నెలలుగా ప్రయత్నంచేస్తున్న చెరువులు అన్ని నింపుకుంటూ మొగిలిపాక గ్రామానికి నీరు అందించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మొగిలిపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించినారని.
మొగిలిపాక చెరువునుండి అలుగు పోస్తున్న సందర్భంగా రైతులు సంతోషంతో%శీ% వ్యక్తపరిచినారని మీడియాతో మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో ముద్దసాని రామచంద్రారెడ్డి మామిడి సత్తిరెడ్డి పబ్బుఎల్లయ్య గౌడ్ జయసింహారెడ్డి అంజిరెడ్డి నీశాఖ రెడ్డి మొగిలిపాక పాపయ్య జడిగే వెంకన్న సిద్దయ్యచారి మొగిలి పాక నరసింహ జాడిగే నరసింహ జడిగే ముత్యాలు గంట చంద్రకళ జక్కసంజీవరెడ్డి గంట చంద్రయ్య భీమనగోని నరసింహ సిపిఎం పార్టీ కార్యదర్శి మొగిలిపాక నరసింహ యూత్ నాయకులు రాంబాబు పరుశరాములు బజరంగ యూత్ సభ్యులు జడిగే మధు గుండాల సాయి మరియు సర్వ పెల్లి రైతులు గంట నరసింహ కల్వకుంట్ల రంగారెడ్డి ముక్కాల వెంకన్న దేశ బోయిన స్వామి దేశబోయిన శేఖర్ మద్రిపెల్లి దశరథ కల్వకుంట్ల సుదర్శన్ రెడ్డి తదితరులు రైతులు పాల్గొని సంతోష వ్యక్తుపరిచినారు.

## సిపిఎం నాయకునీ హత్య



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** సిపిఎం మాజీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు సీనియర్ నాయకులు కామ్రేడ్ సామినేని రామారావు నీ గుర్తు తెలియని దుండగులు హత్య చేసి కిరాతకంగా చంపారు. పాతర్లపాడు గ్రామంలో ఈ సంఘటన చేటుచేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## తపస్ ఆధ్వర్యంలో, పటేల్ జయంతి వేడుక, ఘనంగా



**అక్టోబర్ 31 (సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల కేంద్రంలో తపస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు 1875 అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియాడ్ గ్రామంలో జన్మించారు అని, స్వాతంత్ర్యానంతరం 500 పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు అని, దీనికి గాను ఆయనకు భారతదేశపు ఉక్కు మనిషి, అనే బిరుదు వచ్చింది వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల వెంకటేష్. జిల్లా బాధ్యులు దేశపతి కృష్ణ మూర్తి , ప్రభాకర్,మండల బాధ్యులు రాధ, సరస్వతి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, రఘుపతి, సత్యనారాయణ, ఉమా, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో సైన్స్ సంబరాలు.





**సి కె న్యూస్ అక్టోబర్ 31 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** పిల్లల సైన్స్ పండుగ ఉన్నత పాఠశాలల బాల, బాలికల సంబరాలు విద్యా ,విజ్ఞానం, వికాసం కోసం ప్రతిభాపాటవ పోటీలు నాలుగు దొంతరలు పాఠశాల , మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఏటా నిర్వహిస్తున్నారు. 2025 సంవత్సరాలకు గాను పాఠశాల స్థాయి నవంబర్ 7న ,మండల స్థాయి నవంబర్ 21న, జిల్లాస్థాయి నవంబర్ 28న, రాష్ట్రస్థాయి డిసెంబర్ 12, 13 ,14 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారు .ఈ పోటీలలో 8, 9 ,10 తరగతి లో నీ భౌతిక రసాయన శాస్త్రం ,జీవశాస్త్రం ,గణితం ,సాంఘిక శాస్త్రం, సమకాలీన శాస్త్ర సాంకేతిక అంశాలు సిలబస్ గా నిర్ణయించారు. వివిధ స్థాయిలలో విద్యార్థుల సైన్స్ ప్రయోగాలు, ప్రదర్శనలు ,సైన్స్ పుస్తకాలు ప్రదర్శనలు, సైన్స్ జాతరలు నెట్, ఐఐటి శాస్త్రవేత్తలతో ముఖాముఖి లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు ఈ పోటీలలో పాల్గొనేందుకు అన్ని మీడియాల, అన్ని యాజమాన్యాల విద్యార్థులు అర్హులే ధర్మసాగర్ లోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు ధర్మ ప్రకాష్ 9989732423 లో సంప్రదించవచ్చని వారు తెలిపారు. ఈ చెకుముకి సైన్సు సంబరాల సంబంధించిన గోడపత్రికను ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో సైన్సు ఉపాధ్యాయులు , పాఠశాల స్టూడెంట్ క్యాబినెట్ సభ్యులచే ఆవిష్కరించారు.

# మొలికేత్తిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్లు, కొనుగోలు చేయండి

## అఖిల భారత్ కిసాన్ రైతు సంగం సభ్యులు, ఎమ్మార్వోకు వినతి పత్రం

**అక్టోబర్ 31 (సికేన్యూస్) చేగుంట :** తడిసిన మరియు మొలకెత్తిన వరి ధాన్యాన్ని, ఐకెపి సెంటర్లలో కొనుగోలు చేయండి, చేగుంట కిసాన్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శివప్రసాద్ కు వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ఉన్న పలు గ్రామాలలో అకాల వర్షాల వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,మండలం ఉన్న ప్రతి గ్రామమున ఐకెపి సెంటర్,త్వరగా ప్రారంభం చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు,
తడిసిన ధాన్యాన్ని మొలికెత్తిన ధాన్యాన్ని తప్పకుండా కొనుగోలు చేయగలరు,
కొన్ని ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద క్వింటల్ ఐదు కిలోల చొప్పున తరుగును తిసిస్తున్నారని దీని వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని, అలాగే అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, ఇవ్వాలని అన్నారు,ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మధ్య లక్ష్మి నర్సయ్య, మండల కార్యదర్శి అహిత దివాకర్, మండల అధ్యక్షులు కాషాబోయిన భాస్కర్, ఆర్య సభ్యులు వంజరి శ్రీనివాస్, మహేష్, నల్ల పోచయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ఏరియాలో జాతీయ ఐక్యతా దినోత్సవం.

## భారత దేశ తొలి హోం మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 31,**కొత్తగూడెం ఏరియాలో జిఎం కార్యలయంలో శుక్రవారం న జాతీయ ఐక్యతా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి హోం మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐఖ్యతా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం రాక ముందు మన దేశం అనేక సంస్థానాలుగా ఉండేదని, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కృషి వల్లనే స్వాతంత్ర్యానంతరం అన్ని సంస్థానాల విలీనం జరిగిందన్నారు. ఐఖ్యత గా ఉంటే అన్ని సాదించగలం, ఇదే స్పూర్తితో ఐకమత్యంగా సింగరేణి లోనే మన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో ముందున్నామని అన్నారు ఇంత పెద్ద సంస్థ లో మనందరం ఎన్నో కులాలు, మతాలకు చెందినవారమైనా గాని సమిష్టి కృషితో పనిచేస్తూ ఉత్తమమైన ఫలితాలను పొంది, కంపెనీ పురోభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అందరూ సమైఖ్యతతో సోదర భావంతో మెలగాలని అన్నారు.ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఉద్యోగులందరిచే దేశ సమగ్రతను, ఐఖ్యతను, భద్రతను కాపాడటంలో అంకిత భావంతో వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేశారు. కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు ఆదిపతులు ఉద్యోగులందరిచే జాతీయ ఐఖ్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ.ఉపేంద్ర బాబు ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జక్కిడి వారి పెళ్లి పిలుపుకు హాజరైన అరూరు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామ వాస్తవ్యులు జక్కిడి నర్సిరెడ్డి, కుమారుడు పృధ్వి, పూజా వివాహము ఉత్సవం ధర్మోజిగూడ, జయ గార్డెన్, చౌటుప్పల్,లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి,, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, సింగల్ విండో డైరెక్ట్ ర్ ఆవులస్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులుఆవుల సత్యనారాయణ, ఆరూరు రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు,ద

## సిపిఐకి లక్ష రూపాయలు విరాళం అందించిన క్రైస్తవ సోదరులు



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది సంబరాల ముగింపు సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభప్రదర్శనకు సంబంధించి క్రైస్తవ ప్రముఖులు లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. శుక్రవారం సిపిఐ జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావుకు ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హేమంతరావు వారికి సిపిఐ ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ సెక్యులరిజం పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం పోరాడుతుందన్నారు. క్రిస్టియన్ ప్రముఖులు మాట్లాడుతూ సిపిఐ ప్రజా ఉద్యమాలను స్వాగతిస్తున్నామని నాయకత్వ స్థాయిలో సేపిఐ చేపట్టిన సామాజిక న్యాయానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో సైతం ఇదే రీతి ఆదరణ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, క్రిస్టియన్ ప్రముఖులు శేఖర్ బాబు, పిల్లి విజయ్ పాల్, కంటెపూడి జాన్సన్, జెట్టి సుధాకర్, జాసన్, -సంజీవరావు, మార్టిన్, జొన్నలగడ్డ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.


## శాంతించిన మున్నేరు బాధిత కుటుంబాలకు అన్నప్రసాదాలు అందిస్తున్న తోట కుటుంబం!



**సికే న్యూస్ ప్రతినిధి సారధి నగర్:**తుఫాను ప్రభావంతో ఎగువన కురిసిన అతి భారీ వర్షాలతో ఖమ్మం నగరం లోని మున్నేరు
సుమారు 27 అడుగుల ఉద్ధృతి పరివాహక ప్రాంత ప్రజల నివాస గృహాలను అల్లకల్లోలం చేసిందని
గత సంవత్సరం కురిసిన వర్షాలతోనే సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ మా జీవితాల్లో మరలా ఈ పెను తుఫాను భయాందోళన కలిగించిందని రోధిస్తున్న ఆ ప్రాంత ప్రజలకు ధైర్యం చెప్పి మీకు నేనున్నానని భరోసా ఇచ్చి పుట్టేడు దుఃఖంతో ఇంట్లో పొయ్యి కూడా వెలిగించుకోక ఆకలితో అలమటిస్తున్న లిఆ కుటుంబాలకు గత రెండు రోజుల నుంచి మూడు పూటల అన్న ప్రసాదాలు అందిస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్ బాబా, రవీందర్, సంపత్, మాధవరావు, మహేష్, మధు, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి వేడుకలు...

### వారి చిత్రపటానికి అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



**సికే న్యూస్ ప్రతినిధి సంజీవరెడ్డి భవన్ :**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు తుమ్మల యుగంధర్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ....
భారతదేశంలో మొట్టమొదటి మహిళా ప్రధానిగా సుస్థిరమైన పరిపాలనను అందించిన ఘనత ఇందిరా గాంధీ గారిదే.. ఆమె అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు గరీబ్ హటావో, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాలు అనేక రకాల సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రపంచంలో మన దేశాన్ని అగ్రగామిగా నిలిపిన గొప్ప నాయకురాలు, సంస్కర్త, ఇందిరా గాంధీ గారిని ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు,అనంతరం పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు రాపర్తి శరత్,లింగాల రవికుమార్, కొంటెముక్కల నాగేశ్వరరావు, నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ,చల్లా ప్రతిభారెడ్డి,సుకన్య, అన్నపూర్ణ, భూక్యా సురేష్ నాయక్, గద్దం వెంకటయ్య, ధోన్ వాన్ వెంకట్రావు, రజ్జీ భాయ్, సాయి కుమార్,వసీం,మహమూద్,నూకారపు వేంకటేశ్వరరావు, ఫజల్ విప్లవకుమార్ పటేల్, ప్రసాద్, నర్సయ్య, బెజ్జం గంగాధర్, జాని తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఐక్యత తో జీవిస్తే, సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి

**షేక్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 31,**సాటి మనుషులతో మనం వ్యవహరించి తీరే నిజమైన ఆధ్యాత్మికత ఆరాధన అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.పవిత్ర శుక్రవారం నమాజ్ సందర్భంగా స్థానిక గణేష్ టెంపుల్ మదుర బస్తీ లోని మస్జిద్ ఎ వహీద్ లో ఆయన మాట్లాడుతూ, మానవులందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, విశ్వ మానవులంతా ఆయన వాసులే అని, వారి పట్ల మంచితనం తో ప్రేమానురాగాలతో మసలు కోవడమే నిజమైన ఆరాధన, భక్తి అని అన్నారు.తన చేతలతో, మాటలతో,చివరికి సైగలతో సాటి మనిషిని బాధ పెట్టడం మహా పాపం అని ప్రవక్త ముహమ్మద్ (స) సెలవిచ్చారు అని తెలిపారు.తన పోరుగు వారి కష్టాలను దూరం చేస్తే ఆ పై వాడు మన కష్టాలను దూరం చేస్తాడని,నేల పై ఉన్న వారిని కరుణించు. నింగి లో ఉన్న వాడు నిన్ను కరుణిస్తాడు" అని తెలిపి సమాజ సేవ నిజమైన భక్తి అని ప్రవక్త ముహమ్మద్ ( స) చాటి చెప్పారు.
ఈ జీవితం శాశ్వతం కాదు అసలు జీవితం మరణానంతరం జీవితం. ఆ జీవితం సుఖమయం సంతోషకరం గా ఉండాలి అంటే మన చుట్టూ ఉన్న మానవులతో మంచితనం తో వ్యవహరించాలని కోరారు.ప్రతి ఒక్కరూ చెడుకు దూరంగా ఉంటూ, మంచిని వ్యాపింప చేయాలన్నది అల్లాహ్ ఆదేశం అని , దానిని అందరూ పాటిస్తే సమాజం ఆనందాల హరివిల్లు అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి పట్టణ అధ్యక్షుడు షారుఖ్ యజ్దాని. గాజి సలావుద్దీన్, యూసుఫ్ ఖాన్, జబ్బార్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పిల్లలకు ఫీజు రియంబర్స్మెంట్ చెక్కులు

**అందజేసిన జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 31,**కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్ ఓసి నందు హెడ్ ఓవర్ మెన్ గా పనిచేయుచున్న విజయగిరి శ్రీనివాస్ కుమారుడు విజయగిరి సంతోష్ ఐఐటి ముంబై నందు కెమికల్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం విద్యను అభ్యసించుచున్నాడు అతనికి ఈ సంవత్సరముకు గాను లక్ష రూపాయల చెక్కును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు శుక్రవారం న కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లల ఉన్నత విద్యలు అభ్యసించుటకు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా చెక్కులు తీసుకుంటున్న విజయగిరి శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ సింగరేణిలో పనిచేయుచున్న ఉద్యోగుల పిల్లలు వీరిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా కొత్తగూడెం ఏరియా ఉద్యోగులందరికీ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి మురళి ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన ఎంపీ వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సికే న్యూస్ ప్రతినిధి :**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,ప్రముఖ వ్యాపారవేత్త మరికల్ పోత సుధీర్ కుమార్ తదితరులతో కలిసి అక్షింతలు వేసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు కార్తికేయ-యశస్వినిలను ఆశీర్వదించారు.ఎమ్మెల్సీ ఏల్.రమణ-సంధ్య దంపతుల కనిష్ఠ కుమారుడు కార్తికేయ పెళ్లి కే.అజయ్ కుమార్ రెడ్డి -మణిమాల దంపతుల జ్యేష్ఠ కుమార్తె యశస్వినితో శంషాబాద్ ఏస్ఏస్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య తదితర ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్ల పంపిణీ



**అడుగు తడబడకుండా..!చిన్న పాదాలకు పెద్ద అండ..!!**

**సికే న్యూస్ ప్రతినిధి ఏదులాపురం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల చదువు ప్రయాణానికి అండగా నిలుస్తున్నారు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బూట్ల పంపిణీ చేపట్టారు. పల్లె బాలల అడుగు తడబడకుండా%ా% ముళ్లు, రాళ్లు గుచ్చుకోకుండా%ా% చదువు దారిలో ముందుకు సాగాలనే సదుద్దేశ్యంతో ఈ సాయం మంత్రి పొంగులేటి తన సొంత పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్, సురేష్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, అంబటి సుబ్బారావు, కందుకూరి వెంకట నారాయణ, మెండె వెంకటేష్ యాదవ్, గౌస్, వెంకట రమణ, శ్రీదేవి, దివ్య, బోయిన సంగయ్య, వెంపటి సురేష్, శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, శేషు రెడ్డి, సురేష్ రెడ్డి, విజయలక్ష్మి, రాజు, వెంకటేష్, బోయిన సాయి, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జాతీయ ఐక్యతా దినోత్సవం

- భారతరత్న సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వల్లనే సమగ్ర భారత దేశం అవతరించింది
- డైరక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 31,** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో భారతరత్న సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదినం సందర్భంగా నిర్వహించుకునే జాతీయ ఐక్యతా దినోత్సవ కార్యక్రమాన్ని సింగరేణి ప్రధాన కార్యాలయము లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద జరుపుకోవటం జరిగినది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ మరియు సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ డైరక్టర్(పి,పి)కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరక్టర్(పి, పి) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ2014 నుండి ప్రతీ సంవత్సరం అక్టోబర్–31 న భారత దేశ తొలి హెూంమంత్రి ఉప ప్రధాని భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని, కార్పొరేట్ కార్యలయం లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ సంవత్సరం దేశ వ్యాప్తముగా శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ అనే థీమ్ తో ఘనముగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం రాక ముందు మన దేశం అనేక సంస్థానాలుగా ఉండేదని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వల్లనే స్వాతంత్ర్యానంతరం అన్ని సంస్థానాల విలీనం జరిగి సమగ్ర భారత దేశం అవతరించిందని అన్నారు. ఐకమత్యంతో జాతి మత విభేదాలు లేకుండా ఉంటే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్రాన్ని దేశాన్ని కూడా కాపాడుకోవటంతో పాటు దేశాన్ని అభివృద్ధి పధం వైపు నడిపించటమే ఈ జాతీయ ఐక్యతా దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. భారత రత్న సర్దార్ వల్లభాయి పటేల్ స్ఫూర్తి తో ఐకమత్యం తో అన్నీ కార్మిక సంఘాలు, అధికారులు, కార్మికులు ఒకే కుటుంబంలా పని చేసినట్లయితే మన సంస్థ కూడా రక్షణతో ఉత్పత్తి ఉత్పాదకతను పెంచుకొని మరిన్ని లాభాలను సాధిస్తుంది అని తెలిపారు. అనంతరం భారత దేశ తొలి హెూంమంత్రి ఉప ప్రధాని భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముఖ్య అతిధులు, జనరల్ మేనేజర్లు, శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.అనంతరం డివై.పిఎం కే.శివ కుమార్ సమగ్రతా ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ మరియు సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరక్టర్(పి, పి) కే.వెంకటేశ్వర్లు తో పాటు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) ఆసిస్టంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఎస్.రాము, ప్రాతినిధ్య సంఘం (ఐ ఎన్ టి యూ సి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# విద్యార్థి దశ నుండే సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి - డి.వై.ఎస్.ఓ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** గాయత్రీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రఘువాపురం గ్రామం చింతకాని మండలం నందు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సునీల్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు . చివరి రోజు గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు . డ్రగ్స్ , మహిళ సాధికారత , మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాల పై పోస్టర్ పెయింటింగ్ ద్వారా అవగాహన ర్యాలీ నిర్వహించారు . అనంతరం ముగింపు సభలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని , ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్న కూడా సేవ కార్యక్రమాలు మరువకూడదన్నారు . సమాజంలోని రుగ్మతలను మార్చగలిగే సామర్థ్యం యువతకు మాత్రమే ఉందన్నారు . ప్రత్యేక శిబిరంలో పాల్గొని ఉత్తమ వాలంటీర్ గా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు . జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఏ పని చేసిన విజయ సాధిస్తారు అనడానికి ఈ క్యాంప్ నిదర్శనమన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు మాధవరావు , గ్రామ మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు , కళాశాల ప్రిన్సిపాల్ కుతుంబాక సునీల్ కుమార్ , డైరెక్టర్ సీతారామయ్య , కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ జయప్రద కళాశాల అధ్యాపకులు ఉమా శంకర్ , ఉపేందర్ , శ్రీనివాస్ , నరసింహ రావు , సౌమ్య , జ్యోతి , నాగమణి , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు .

# ఉక్కు మనిషి పేరు మర్చిన కాంగ్రెస్.




- సర్దార్ పటేల్ వారసత్వాన్ని వక్రీకరించిన కాంగ్రెస్.
- కాంగ్రెస్కు కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యం.
- పటేల్ చూపిన దారిలో వికసిత భారత్.
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు.
- ఖమ్మంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు.
- పటేల్ స్టేడియం నుండి ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ.

**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం :**దేశాన్ని ఏకం చేసిన పటేల్‌ను కాంగ్రెస్ చరిత్రలో అణగదొక్కింది , స్వాతంత్ర్యానంతరం ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, కుటుంబపరమైన రాజకీయాల పట్లే కాంగ్రెస్ దృష్టి పెట్టిందనీ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ పటేల్ లేకపోతే హైదరాబాద్ భారత్‌లో విలీనం కాలేదు. కానీ కాంగ్రెస్ అతని పేరును కూడా చెప్పటానికి సంకోచించింది. బీజేపీ అధికారంలోకి రాకపోయి ఉంటే, పటేల్ విగ్రహం కూడా కట్టబడేది కాదు," అని విమర్శించారు. పటేల్ చరిత్రను తిరిగి వెలుగులోకి తెచ్చిన బీజేపీ, ఆయన విలువలను కాపాడడమే తమ కర్తవ్యం అని వారన్నారు.దేశాన్ని ఏకం చేసిన పటేల్‌ను చరిత్ర పుస్తకాల చివరి పేజీల్లో నెట్టేసింది కాంగ్రెస్. స్వాతంత్ర్యం తర్వాత ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, ఒక కుటుంబానికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చింది. పటేల్ దృష్టి, దృఢసంకల్పం లేకపోయి ఉంటే ఈ దేశం నేడు ఒకే జెండా కింద నిలబడేది కాదు" అని వ్యాఖ్యానించారు.దేశం ఐక్యతకు ప్రతీక అయిన పటేల్ విగ్రహాన్ని కట్టింది బీజేపీ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ పాలనలో ఆయన పేరుతో ఒక్క స్మారక చిహ్నం కూడా కట్టలేదు. చరిత్రను వక్రీకరించే పార్టీగా కాంగ్రెస్ మిగిలిపోయింది," అని ఆరోపించారు.కాంగ్రెస్ చరిత్రలో పటేల్ పాత్రను కావాలనే నీరుగార్చింది. కారణం, ఆయన నిర్ణయాత్మక ధోరణి, గాంధీ తర్వాత ఆయనకు ఉన్న ప్రజాదరణ, పార్టీ అంతర్గత రాజకీయాల్లో ఆయనకున్న స్థానం కాంగ్రెస్ కుటుంబానికి అసౌకర్యంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు.

పటేల్ చూపిన ఐక్యత మార్గమే నేటి వికసిత భారత్‌కు మార్గదర్శనం చేస్తోందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. "ఐక్యత అనేది కేవలం నినాదం కాదు %–% అది త్యాగం, సంకల్పం, నిబద్ధత ఫలితం. నేటి ప్రభుత్వం అదే దారిలో నడుస్తూ, ప్రజల కలలను సాకారం చేసేందుకు మౌలిక వసతులు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేస్తోంది," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్ ,
వీరవెల్లి రాజేష్, రవి రాథోడ్ ,నకరికంటి వీరభద్రం, గంటేల విద్యాసాగర్ , మందడపు సుబ్బారావు , దొడ్డా అరుణ, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, మందార ప్రభాకర్ రెడ్డి, జ్వాలా నరసింహారావు గౌడ్, ఆర్వీఎస్ యాదవ్, రజనీ రెడ్డి, నెల్లూరు బెనర్జీ, మంద సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి , రామ్ శెట్టి నాగేశ్వరావు, కొంచెం కృష్ణారావు, రవి గౌడ్, సైదేశ్వర రావు, బోయినపల్లి సురేష్, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పంటల నష్టంపై సర్వేచేపట్టి నివేదిక అందించండి...

- పంటనష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా...
- రైతులకు జరిగిన నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి...
- అధికారులు యుద్ధప్రాతిపదికన నష్టనివారణ చర్యలు చేపట్టాలి...
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు...
- దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి క్షేతస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్ ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్31,**మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిని రైతులు నష్టాలఊబిలో కూరుకుపోయారని, పంటలు నష్టపోయిన దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని పలుగ్రామాల్లో శుక్రవారం అయన పర్యటించి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి గెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భారీ వర్షాలు, వదల కారణంగా జరిగిన పంటల నష్టంపై యుద్ధప్రాతిపదికన సర్వ్ చేపట్టి పూర్తి చేయాలనీ, నష్టనివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారంకోసం వత్తిడి తెస్తానని తెలిపారు. అప్పులుచేసి సాగుచేసిన రైతులకు తగిన ప్రతిఫలం దక్కకుండా ఆర్థికంగా దెబ్బతిన్నారని, జరిగిన నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, విద్యుత్ పునరుద్ధరణపనులు తక్షణమే పూర్తి చేయాలని, ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన పేదలకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మండె హన్మంతరావు, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ దార్ల పుల్లయ్య.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 31,** భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న దార్ల పుల్లయ్య శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు పదవి విరమణ పొందిన దార్ల పుల్లయ్య ని ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాలనుండి రెవిన్యూ శాఖలో ఉద్యోగం చేస్తూ అందరితో స్నేహ భావంతో ఉండే వ్యక్తి అని కొనియాడారు. ఆయన శేష జీవితం సంతోషం గా కుటుంబం తో గడపాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిటి వినయ్ శీల ,గిరిధర్ నాగేంద్రప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి, మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ సామినేని రామారావు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన జిల్లా సిపిఐ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** సిపిఎం సీనియర్ నాయకులు పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి దండి సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు సీతామాలక్ష్మి తాటి వెంకటేశ్వరరావు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ. యువజన నాయకులు చింతల రమేష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ వంశీ గోపి తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ ఉమా కి బీజేపీ నాయకుల అభినందనలు.



**సి కే న్యూస్ షాద్ నగర్:అక్టోబర్ 31:** కేశంపేట్ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఉమా గారికి అభినందనలు తెలియజేసిన బిజెపి మండల నాయకులు. రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కొంతకాలంగా పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూన్నా ఉమా గారు ఇప్పుడు గ్రూప్ 2కి ఎంపికైన సందర్భంగా అభినందనలు తెలియడం జరిగింది. ఒకవైపు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మరోవైపు ఫ్యామిలీని చూసుకుంటూ. గ్రూప్ 2 కి ఎంపికై సెక్రెటరీయేట్ లో బాధ్యతలు నిర్వహించబోతున్న మీకు అభినందనలు మరిన్ని ఉన్నతమైన పదవులకు ఎదగాలని కోరుకుంటున్నాం. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కల్వకుల్ తిరుపతి, పిప్పళ్ళ నరేందర్ మరియు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది

# షాద్ నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులుగా ఆంజనేయులు గౌడ్, సాయి కుమార్ రెడ్డి

- జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం
- టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్
- సీనియర్ జర్నలిస్ట్ కేపీని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు
- షాద్ నగర్ టిడబ్ల్యూజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎంపిక

**సి కే న్యూస్ షాద్ నగర్:అక్టోబర్ 31**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఆంజనేలు గౌడ్ ( ప్రైమ్ 9), ప్రధాన కార్యదర్శిగా సాయినాథ్ రెడ్డి (ఆర్ టీవీ), ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఖాజాషోయెల్, గౌరవ అధ్యక్షులుగా రాజేష్ ( రాజ్ న్యూస్), కోశాధికారులుగా జగన్, కృష్ణ, రియాజ్ లు, సహాయ కార్యదర్శులు గా ఆవుల రమేష్ , విష్ణు, షకీల్, రవితేజ, సలహాదారులుగా మొయిజ్ , మచ్చేందర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్, మాజీద్, గిరిబాబు, మల్లేష్, మురళి, ఇక్బాల్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి టిడబ్లుజెఫ్ రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట్ ఖాజపాష (కేపి), అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, ఎండి సలీంలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ
జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవహరిస్తుందని అన్నారు. జర్నలిస్టులకు అండగా నిలబడతావని అన్నారు. ఐక్యతతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎలక్ట్రానిక్ మీడియా అభివృద్ధికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# బాలలు సురక్షిత అంతర్జాలాన్ని వినియోగించేలా చూడాలి...

- ఆన్లైన్లో వేధింపులకు గురికాకుండా అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి...
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజేందర్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 31,** బాలల అంతర్జాలాన్ని ఫోన్ వినియోగించేటప్పుడు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ ఎంతో అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజేందర్ పేర్కొన్నారు స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు మీటింగ్ హాల్ నందు జిల్లాస్థాయి అధికారులకు భరోసా షీ టీం బాలల సంక్షేమ కమిటీ సైబర్ క్రైమ్ పారా లీగల్ వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో అంతర్జాలము చరవాణి కంప్యూటర్ ట్యాబ్ మొదలగునవి వినియోగించడం ఆవశ్యకమైన సమయంలో పిల్లలు వాటిని వినియోగించేటప్పుడు అనేక రకాల వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు అతిగా వినియోగించడం వలన బాలలు అనేక రకాల మానసిక శారీరిక సామాజిక రుగ్మతలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు అంతర్జాలాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అలా కాకుండా సామాజిక మాధ్యమాలను అతిగా వినియోగించడం వల్ల వారి జీవితంలో విలువైన సమయాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు . కావున పారా లీగల్ వాలంటీర్లు అందరూ ఈ విషయాల పట్ల విరివిగా జిల్లా అంతట విస్తృత ప్రచారం చేయాలని గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి చేరాలని సూచించారు .జిల్లా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని నల్సా పథకాలు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ప్రయోజనాలను పారా లీగల్ వాలంటీర్లు నిరంతరం గ్రామస్థాయిలో ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

ఆన్లైన్ మోసాల పట్ల 1930 నెంబర్ కు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలలు మహిళలు సురక్షితంగా ఉండడానికి గత 33 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు నిమిషానికి 16 మంది అంతర్జాలం ద్వారా వేధింపులకు గురవుతున్నారని దానిని 0 కి తీసుకురావడమే లక్ష్యంగా నిరంతరం శిక్షణా కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు సంబంధిత శాఖల ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో బాలలందరూ సురక్షితంగా ఉండాలని సంతోషకరమైన బాల్యాన్ని ఆనందించాలని తమ ఆశయమని తెలిపారు అలాగే బాలల సంబంధించిన సమస్యలు ఏమున్నా చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలిపి రక్షణ పొందాలని తెలిపారు అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అంతర్జాల నిపుణుడు బాలినేని వెంకీ నాయుడు ఆన్లైన్లో మోసాలు ఏ విధంగా జరుగుతాయి అనవసరమైన యాప్లను ఎలా గుర్తించాలి మొబైల్ ఫోన్లో అనవసరమైన లింకులు వెబ్సైట్లు యాప్లు ఇన్స్టాల్ కాకుండా టూల్ కిట్స్ ఎలా ఉపయోగించాలి, డీప్ ఫేక్ న్యూస్ ఎలా గుర్తించాలి, పిల్లలకు ఫోన్ ఇచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం నందు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత సైబర్ నిపుణుడు వెంకీ నాయుడు బాలినేని, భరోసా ఎస్ఐ అరుణ, షీ టీం ఎస్ఐ రమాదేవి, సైబర్ క్రైమ్స్ ఎస్సై షేక్ జుబేదా, బాలల సంక్షేమ సమితి సభ్యులు అంబేద్కర్ సుమిత్రాదేవి సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు

# పోతినేని నిజం తెలుసుకొని మాట్లాడాలి

- హత్య రాజకీయాలకు కాంగ్రెస్ దూరం
- సామినేని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి
- హత్యను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చింతకానిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు మాజీ సర్పంచ్, సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్య అత్యంత దురదృష్టకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. హత్య చేసిన వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి హత్య రాజకీయాలు తెలియని తేజ ప్రజల అభివృద్ధికి కృషి చేయడమే తెలుసునని సిపిఎం పార్టీని విమర్శించారు. సిపిఎం పార్టీ తన ఉలికి కోసమే హత్య రాజకీయాలను కాంగ్రెస్ పార్టీకి పూయాలని చూడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. నిజాలు బయటికి వచ్చిన తర్వాత పోతినేని చేసిన ఆరోపణ ఎలా సరిదిద్దుకుంటారో మండల ప్రజలు గమనిస్తున్నారన్నారు. హత్య జరిగిన విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విచారణ చేపట్టి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీపై సిపిఎం నాయకులు చేసిన ఆరోపణను మండల పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటి ఆరోపాలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్య జరిగినప్పుడు సంయమనం పాటించాలని ,నిజా నిజాలు తెలిసిన తర్వాత స్పందించి మాట్లాడాలి గాని హత్య రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి పూయాలని చూడ్డం ఏమిటని నాయకులను ప్రశ్నించారు. ఇప్పటికీ సామినేని రామారావు హత్య పట్ల మండల కాంగ్రెస్ తీవ్ర దిగ్భాంతిని వ్యక్తం చేస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాతర్లపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా శేషగిరిరావు, పార్టీ మండల నాయకులు మడుపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపి, ఓర్సు వీరభద్రం, బందెల నాగార్జున, తూము కోటేశ్వరరావు, చట్టు వెంకటేశ్వర్లు, ఇటుకరాల లెనిన్, చాట్ల చంద్రం, తిరుపతి యాదయ్య, తాళ్లూరు బాలాజీ, షేక్ బాషా, కాకర్ల బాబు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలి...



- జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్.
- దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడటంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి నేటి తరానికి ఆదర్శం :
- ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 31,** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జరుపుకునే జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు,స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ దేశ సమగ్రతను,ఐక్యతను కాపాడటంలో మనం ఉక్కుమనిషిగా పిలుచుకునే సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా భారతదేశంపై జరుగుతున్న కుట్రలను త్రిప్పి కొట్టడంలో భారతీయులందరూ సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో మన దేశం తిరుగులేని శక్తిగా ఎదగాలంటే యువత ప్రతి ఒక్కరూ తమ ఆలోచనలు దేశానికి ఉపయోగపడే విధంగా మలచుకుని తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను కూడా ఈ నెల 21 నుండి శుక్రవారం వరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహితున్న రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాలు దేశాన్ని,దేశ ప్రజలను ధైర్యంగా ముందుకు నడపటంలో ఎంతగానో తోడ్పాడ్డాయని అన్నారు.స్వతంత్ర భారతదేశంలో సంస్థానాలను విలీనం చేసి ప్రజలంతా ఐకమత్యంతో జీవించేలా ఆయన చేసిన కృషికి చిహ్నంగా ఆయన పుట్టిన రోజున ఇలాంటి కార్యక్రమాలను ఎల్లప్పుడూ కొనసాగించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు స్థానికులు,విద్యార్థులు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్పీ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి ఉత్సాహంగా రన్ ఫర్ యూనిటీ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,6త్ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి కొత్తగూడెం సబ్ డివిజన్లోని ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ సభ



**అక్టోబర్ 31 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల పరిదిలోని చందాయిపేట్ గ్రామం లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎం ప్రధానోపాధ్యాయులు ఉప్పరి రవీందర్ పదవి విరమణ సభ స్థానిక పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరి రవీందర్ సుజాత,దంపతులు ను కుటుంబ సభ్యులు , తోటి ఉపాధ్యాయ , ఉపాధ్యాయురాలు శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పరి రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగి అన్నప్పుడు పదవి విరమణ తప్పదని అన్నారు. తన 30 సంవత్సరాల పదవి సమయములో చిన్న తప్పు జరగకుండా పై స్థాయి అధికారుల మన్నలను పొందడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాలు పై స్థాయి అధికారుల క్రింది స్థాయి అధికారుల సహకారంతో ఉపాధ్యాయునిగా కొనసాగినందుకు గర్విస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, విట్టల్ రెడ్డి, నర్సింలు, బాల పోచయ్య, ఊర్మిళ,శివకుమార్,సిద్దిరాములు, చల్ల రామకృష్ణ, పూర్వ విద్యార్థులు, యాదగిరి, నిరుడు ప్రవీణ్, నేడు అశోక్, బిట్లా మహేష్, దండు మహేష్, తాలూకా నాగరాజు, సాయిబాబా ఎల్లం,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో పొడిసి గొంతు కోసిపాతర్ల పాడు గ్రామంలో సిపిఎం నేత మాజీ సర్పంచ్ సామినేని రామారావు దారుణ హత్య


- రాష్ట్ర కమిటీ సభ్యుడిగా
- తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గా
- సామినేని రామారావు సేవలు మరవలేనిది

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మధిర శాసనసభ నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం సిపిఎం సీనియర్ నేత సామినేని రామారావు ను అత్యంత పాశవికంగా గుర్తు తెలియని దుండగు లు హత్య చేశారు..వివరాల్లోకి వెళ్తే, సామినేని రామారావు రోజూ మాదిరి గానే శుక్రవారం మార్నింగ్ వాక్ కు వెళ్లారు. ఆ సమయంలో ఆయనపై దుండగులు, పదునైన ఆయుధంతో గొంతుకోసి హతమార్చారు. రక్తపు మడుగులో పడివు న్న ఆయన్ను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరు కున్నారు.



పరిసరాలను పరిశీలించి, సాక్ష్యాధారా లను సేకరించే పనిలో పడ్డారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.
ఈ హత్య వెనుక రాజకీయ లేదా వ్యక్తిగత కక్షలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు ప్రారం భించారు. ఈ ఘటనతో పాతర్లపాడు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ విప్ %డ% శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారి చొరవతో మరోసారి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు(%హూజ%) అందజేత...



BEERLA ILAIAH B.A.
M.L.A, 97 - Alair Assembly Constituency
GOVERNMENT WHIP
Telangana Legislative Assembly

Residence:
3-155/1, Sriram Nagar,
Yadagirigutta - 508 115,
Dist. Yadadri Bhongir
M : +91 9866652347
E-mail: beerlailaiah@gmail.com

Token No. 13165/TLOC/2025

Sri A. Revanth Reddy Garu,
Hon'ble Chief Minister,
Govt. of Telangana State,
Hyderabad.

Lr. No: 54/Govt.Whip/97-AAC/LOC/2025, Dated: 28.10.2025

Respected Sir,

I am here with submitting the Medical Estimate of Mr/Mrs Panuganti Bala Gangadhar s/o. Bhadraiah wherein he/she has requested for sanction of Letter of Credit (LOC) from CM Relief fund as he/she has to undergo treatment and the details are as follows:

| | | | |
|---|---|---|---|
| 1. | Name of the Patient/Beneficiary | : | PANUGANTI BALA GANGADHAR |
| 2. | Father/Husband Name | : | BHADRAIAH |
| 3. | Age | : | 47 Years |
| 4. | Address | : | #9-103, Athmakur(v)(m), Yadadri Bhuvanagiri(d) |
| 5. | Name of the Disease | : | Anti Musle Mysthenia Graves |
| 6. | Name of the Hospital | : | NIZAM'S INSTITUTE OF MEDICAL SCIENCES-PANJAGUTTA |
| 7. | Estimated Amount | : | Rs. 5,00,000/- (Rupees Five lakh Only). |

Therefore, I humbly request the Hon'ble Chief Minister, Government of Telangana, Hyderabad to kindly sanction the maximum amount from the CM Relief Fund at an early date and do the needful.

Thanking you Sir,

Yours Sincerely,
(BEERLA ILAIAH)

**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూర్:మండల కేంద్రానికి చెందిన పానుగంటి బాల గంగాధర్ (గంగాధర్ పంతులు) అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు...ఇప్పటికే తొలి విడతగా చెక్కు(5,00,000) అందజేసిన ప్రభుత్వ విప్ %డ% ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు, మరోసారి గంగాధర్ పరిస్థితిని గమనించి, ?5,00,000 (ఐదు లక్షల రూపాయలు) మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా చొరవ తోసుకొని ఈ రోజు ఆయన గంగాధర్ గారి కుటుంబానికి చెక్కును అందజేశారు...ఈ సందర్భంగా ఐలయ్య గారు మాట్లాడుతూ "పేద, మధ్యతరగతి ప్రజలకు భరోసా కలిగించే మానవతా విలువల పాలన మా లక్ష్యం. ఆరోగ్య సమస్యల వల్ల ఎవరూ అప్పుల బారిన పడకుండా ప్రభుత్వం అండగా ఉంటుంది." అని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం , శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుండెగాని ఐలయ్య పాల్గొన్నారు...గంగాధర్ గారి కుటుంబ సభ్యులు చెక్కు మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి,యాస లక్ష్మారెడ్డి ,జన్నాయికోడె నగేష్ ,పోతగాని మల్లేశం ,గుండెగాని ఐలయ్య ,మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ గంగాధర్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు...

# రాష్ట్రంలో పీఎం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలి.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 31.** బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంగం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

మొంథా తుఫాన్ కారణంగా కురిసినటువంటి భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిల్లడం జరిగిందనీ నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారు.

ఇటీవల మొంథా తుపాన్

కారనంగా వలిగొండ మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా అయ్యాయి. రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రవేశపెడితే రైతులకు లాభసాటీగా ఉంటుందని. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలనిడిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని ప్రభుత్వాన్ని మీడియా ద్వారా కోరినారు.

# పరిహారం పేరుతో ఆటలాడకండి.

- పదివేల పరిహారం రైతుకు అవమానం.
- వాస్తవ నష్టం చెల్లిస్తేనే రైతు గుండె నొప్పి తగ్గుతుంది.
- మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు.
- ఖమ్మంలో మున్నేరు వరదబాతులను పరామర్శించిన బిజెపి నేతలు.



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం
మొన్నటి తుఫానులు, వరదల కారణంగా పంటలు నష్టపోయి, ఇళ్లు మునిగిపోయి తీవ్ర కష్టాల్లో ఉన్న రైతులు, ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు నిప్పులు చెరిగారు. ప్రభుత్వం ప్రకటించిన కేవలం పదివేల రూపాయల పరిహారం ఏమాత్రం సరిపోదని, ఇది రైతును అవమానించడమేనని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.
శుక్రవారం రాత్రి ఖమ్మం నగరంలో పర్యటించిన నారపరాజు రామచంద్రరావు, మున్నేరు పరివాహక ప్రాంతాలలోని వరద బాధితులను స్వయంగా కలిసి, వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ప్రభుత్వంపై ఘాటైన విమర్శనాస్త్రాలు సంధించారు.

### కంటి తుడుపు చర్యలతో ప్రయోజనం లేదు

"పది వేల రూపాయల పరిహారం అనేది రైతు నష్టానికి కాదు, కేవలం ప్రభుత్వం చూపు తప్పించుకునేందుకు మాత్రమే. కంటి తుడుపు చర్యలతో రైతు గుండె నొప్పి తగ్గదు. పంటలు పోయిన రైతులకు సరైన నష్టపరిహారం, వాస్తవ నష్టానికి అనుగుణంగా చెల్లించినప్పుడే వారికి మేలు కలుగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. పంటలతో పాటు ఇళ్లు, ఆశలన్నీ ముంపులో కొట్టుకుపోయినా, ప్రభుత్వం మాత్రం కంటి తుడుపు చర్యలతో పబ్లిసిటీ చేసుకుంటోందని ఆయన ధ్వజమెత్తారు.

### కొనుగోలు కేంద్రాల్లో వైఫల్యం

కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ పట్టాలు లేకపోవడం వల్ల వర్షంలో తడిసి పోయిన ధాన్యం రోడ్డుపైనే పడేయాల్సిన పరిస్థితి రైతులకు ఎదురైందని రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం రైతు పంటను రక్షించడంలో పూర్తిగా విఫలమైంది. కొనుగోలు కేంద్రాల్లో కనీస సదుపాయాలు కూడా లేకపోవడం రైతు ఆత్మాభిమానానికి అవమానం" అని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల జీవితాలను గాలికి వదిలేసి, ఓట్ల కోసం పాకులాట ఆపాలని ఆయన హెచ్చరించారు.

### ఆరోగ్యంపై అశ్రద్ధ, సుందరీకరణపై విమర్శలి

మున్నేరు పరివాహ ప్రాంతాల్లో ఇళ్లు మునిగిపోవడం వల్ల దోమలు, వాసనలతో ఆరోగ్య సమస్యలు తీవ్రమైనప్పటికీ, హెల్త్ డిపార్ట్‌మెంట్ కనీసం కంటికి కనపడడం లేదని, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చింత లేదని ఆయన మండిపడ్డారు. సుందరీకరణ పేరుతో పార్కులు, రిటైనింగ్ వాల్ పనులు చేసి చూపు మాయ చేస్తున్నారే తప్ప, నీరు బయటకు వెళ్లే మార్గాలు లేకపోవడం వల్లే నష్టం అధికమైందని ఆయన విమర్శించారు.

### రాజకీయాలు మానుకోవాలి

"మూడు జిల్లాల్లో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయి. అయినా ప్రభుత్వం రాజకీయ లాభం కోసం మాత్రమే పర్యటనలు చేస్తోంది" అని ఆరోపించారు. కేవలం ఫోటోలు తీయడం కాదు, రైతుల జీవితాలను రక్షించడమే ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు. రైతు పంటలకు సరైన అంచనా వేయాలని, పత్తి, మిర్చి పంటల నష్టంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### సత్తుపల్లి ఘటనపై ఆగ్రహం

సత్తుపల్లి సంఘటనపై స్పందిస్తూ, అక్కడ కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టి పార్టీ జనతా పార్టీ కార్యకర్తలను వేధిస్తున్నారని, రాజకీయ ఒత్తిడితో విచారణలు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు. దోషులను తక్షణం అరెస్టు చేయాలని, ప్రజా సమస్యలను రాజకీయ లాభం కోసం వాడుకోవడం మానుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు తక్షణమే దోషులను అరెస్టు చేసి తీరాలని డిమాండ్ చేశారు.
మీడియా సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి డి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, సూర్యపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు మందడపు సుబ్బారావు, దార్ల మల్లేశ్వరి, కొనతం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిర గాంధీ వర్ధంతి





సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు, తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద గల వారి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది... ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,%ూూజూ% డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, %ూజ% సెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ అనిల్,బూత్ ఎన్రోలర్స్ రంగ స్వామి,మురారిశెట్టి మల్లేశం,%చీూఖ×% జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,%చీూఖ×% పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీను,కొండపల్లి ముత్యాలు,దిగోజు శ్రీనివాస చారి,ఎడ్ల మోహన్ రెడ్డి, ఎండీ జహంగీర్, పరకాల భాస్కర్, మోలుగు ఉపేందర్,ఎండీ అప్జల్,సూరారం రాము,మొలుగూరి సత్యనారాయణ, బోడ శ్రీను,కోరే కనకయ్య, మల్ల%శీ% రమేష్,కానుకుంట్ల మహేష్, బూడిద శేఖర్,వేముల అశోక్,గడ్డం వెంకన్న,కొండపల్లి సాంబ,గడ్డం హరీష్,రాచమల్ల ప్రసాద్,దిగోజు భరత్,బత్తిని సాయి కిరణ్,రచ్చ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు....

## రామా కృష్ణ పురంలో ఏకలవుడి 15 వ వార్షికోత్సవం

- ఎరుకుల కులాన్ని చిన్న చూపు చూస్తున్న ప్రభుత్వం రాష్ట్ర అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణ




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలోని రామ కృష్ణ పురం గ్రామంలో ఏకలవుడి విగ్రహం ఏర్పాటు చేసి నేటికి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గ్రామంలో ఎరకల కులస్తులు వార్షికోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ పాల్గొని ఏకలవుడి సేవల గురించి కొనియాడారు.ఎరుకుల కులస్థులకు గుర్తింపు లేకుండా పోయింది అని ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది అని ప్రభుత్వ పెద్దలు ఎరుకుల కులం కోసం ప్రత్యకమైన రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వ పెద్దలు భట్టి విక్రమార్క చొరవ తీసుకుని ఎరుకుల కులం కి రిజర్వేషన్ లో మంచి అవకాశాలు ఇవ్వాలని కోరారు.తర్వాత విగ్రహం కి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఏకలవ్యుడుకి జై కుర్రు జై జై కుర్రు నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి భద్రయ్య ,నాగభూషణం,మరియు ఏకలవ్య మండల కమిటీ,గ్రామ కమిటీ మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సీపీఎం నేత దారుణ హత్య -మాజీ ఎంపీ నామ ఖండన



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.
ప్రశాంతంగా ఉంటున్న ఖమ్మం లో హత్య రాజకీయాలు సరికావు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం కాని, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరం అని నామ పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరితగతిన పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. రామారావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## బర్కా కృష్ణకు షాద్ నగర్ బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం

తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ పదవి వచ్చినందుకు



సి కే న్యూస్ షాద్ నగర్:అక్టోబర్ 31:తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ శ్రీ ఆర్. కృష్ణయ్య గారు, జాతీయ బీసీ సేన అధ్యక్షులు శ్రీ బర్క కృష్ణ గారిని తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్‌గా నియమించారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని, షాద్‌నగర్ బీసీ సేన ఆధ్వర్యంలో ఏబీ కాంప్లెక్స్‌లో ఘన సత్కార కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు భారీగా హాజరై కొత్తగా నియమితులైన బర్క కృష్ణ గారికి హార్దిక అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.తన ప్రసంగంలో బర్క కృష్ణ మాట్లాడుతూ...నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. బీసీ వర్గాల హక్కులు, 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు అవిశ్రాంతంగా పోరాటం చేస్తాం. అన్ని కులాలు, వర్గాలు, రాజకీయ పార్టీలను కలుపుకొని బీసీల అభ్యున్నతికి కృషి చేస్తాం. బీసీలకు అందాల్సిన ప్రతి సంక్షేమ ఫలాన్ని అందించేందుకు ముందుండి నడుస్తాను. బీసీల సంపూర్ణ అభివృద్ధే నా ధ్యేయం, వారి రాజకీయ సాధికారత దిశగా అన్ని వర్గాలను ఒకే తాటిపైకి తీసుకువెళ్తాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, మహిళా అధ్యక్షురాలు భాస వరలక్ష్మి, యువజన అధ్యక్షులు పాలది శ్రీనివాస్, కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్, కాటం శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, మహిళా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు సౌజన్య, భూషణ్ నరేష్, ప్రచార కార్యదర్శి మమత, కార్యదర్శి ఏలూరు వసంత, టౌన్ ఉపాధ్యక్షురాలు బాలమణి, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు సింధూర, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నర్సింలు, ఉపాధ్యక్షులు గడ్డమీద రమేష్, మండల అధ్యక్షులు బోయచెన్నయ్య (చౌదర్ గూడా), రమేష్ (కొందూర్), మహేందర్ చారి (షాబాద్), సీనియర్ నాయకులు బి. మల్లేష్, ప్రభాకర్ చారి, డి. శ్రీశైలం యాదవ్, కే. రాము, సురేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి
నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య బిజెపి నాయకులు పరకాల రాంబాబు గడ్డం స్వామి బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్



బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు సింహం ద్వారాన్ని ఎత్తేకార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.గాంధీనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు షేక్ రజియా బేగం ఖాసీం ఇంటి సింహద్వారాన్ని ఎత్తే భాగంలో భాగంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓర్సు వీరభద్రం మరో మాజీ ఎంపీటీసీ సభ్యులు బూరుగడ్డ లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరు రమేష్, సీనియర్ నాయకులు గోగుల శ్రీను, గ్రామ మైనార్టీ శాఖ అధ్యక్షులు షేక్ యూనిస్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ లింగం రాంబాబు షేక్ తాజ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## హలో దళిత చలో హైదరాబాద్, పోస్టర్ ఆవిష్కరణ




అక్టోబర్ 31 సి కె న్యూస్ చేగుంట:చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం నాడు హలో దళిత చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ, చేగుంట మండలంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మెదక్ జిల్లా ఇన్చార్జ్ బొజ్జ సైదులు మాదిగ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మార్ఫ్ పాల్ కార్డ్ ప్రతి ఒక్కరు డ్రెస్ కోడ్ మర్చిపోవద్దు అన్ని గ్రామం అధిక సంఖ్యలో దళితుల మహా ప్రదర్శన ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఎన్నెల్లి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొలుపుల రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో జరిగింది ఎమ్మార్పీఎస్ నాయకులు బక్క సాయి బాబా మాదిగ కొన్మండ శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పియస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ ను పరామర్శించిన

**ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ.**

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆలేరు మండలం: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం లో ఇటీవల బీసీ రిజర్వేషన్ సాధన కోసం జరిగిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా ఆలేరు నియోజకవర్గ కేంద్రం లో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడిపోయి గాయపడ్డ ఎమ్మార్పియస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ ను ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పరామర్శించడం జరిగింది. కందుల శంకర్ మాదిగ త్వరగా కోలుకోవాలని



దళిత, బీసీ ఉద్యమాలకు వెన్నుదన్నుగా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించడం జరిగింది.చంద్ర స్వామి మాదిగ వెంట ఆలేరు మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ, గట్టు రాములు మాదిగ, పుల్లూరి రవి కుమార్ మాదిగ తదితరులు ఉన్నారు.

## నూతన వధువు వరుడుని ఆశీర్వదించిన చిన్న మండవ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం చిన్న మండవ గ్రామం గుడిది జనార్ధన్ %ూ% సావిత్రి దంపతుల కుమార్తె త్రివేణి పోలంపల్లి గ్రామంలో జరిగిన గోపి త్రివేణి వివాహ వేడుకలు పాల్గొన్న చిన్నమండవ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ పర్సగానీ తిరుపతిరావు డీలర్ ఎం రామారావు ఆర్ఎంపి ఆవుల రామారావు ఎంపిటిసి పోలంపల్లి జి రవీందర్ జి పిచ్చయ్య రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ రామారావు హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం...

ఎమ్మార్పీఎస్ చింతకాని.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** సాటి మనిషిని హత్య చేసి చంపటం సరి కాదని, రాజకీయాల్లో హుందాతనంగా ఉండాలని, ఎంత పెద్ద సమస్య అయినా మంచి మనసుతో ఆలోచిస్తే పరిష్కారాలు దొరుకుతాయని, అంతే తప్ప హత్యలతో రాజకీయాలు చేస్తూ పోతే చివరికి భూమి మీద మనుషులు ఉండరని, మనుషుల్ని చంపటం పాపంగా పరిగణిస్తున్నామని...

సామినేని రామారావు ని హత్య చేసిన వాళ్ళని ఎంతటి వారైనా సరే పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి హంతకులను పట్టుకుని చట్టప్రకారం శిక్షించాలని కోరుకుంటున్నాం...

అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం....

పగిడిపల్లి రవీంద్ర, డాక్టర్ కట్ట వెంకటేశ్వర్లు ఎరుకల, చిర్ర ఉపేందర్, కొమ్ము జాన్ రాజు, గుండ్ల రాంబాబు, జొన్నలగడ్డ పుల్లారావు, వేల్పుల హరికృష్ణ, కుక్కల దిలీప్ కుమార్, గంధం జగజ్జీవన్ రావు, గద్దల అనిల్, వేల్పుల నాగులమేరా, నారపొంగు శేఖర్, కర్రి రవి, శ్రీకాంత్.

# సీపీఎం నేత దారుణ హత్య- మాజీ ఎంపీ నామ ఖండన



**సికే న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.

ప్రశాంతంగా ఉంటున్న ఖమ్మం లో హత్య రాజకీయాలు సరికావు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం కాని, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరం అని నామ పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరితగతిన పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. రామారావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## మాజీ సర్పంచ్ సామినేని రామారావు బోతికాయానికి సంతాపం తెలియజేసిన మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొండా గోపి.



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాష్ట్ర సిపిఎం నాయకులు, మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్యకు గురికాబడ్డారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం వారి స్వగ్రామం పాతర్లపాడు నందు సామినేని రామారావు ఇంటి వద్ద వారి భౌతిక కాయానికి సంతాపం తెలియజేయడం జరిగింది. సామినేని రామారావు కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నా ప్రకాడ సానుభూతి మరియు సంతాపాన్ని తెలియజేశారు

# జావేద్ సేవలు మరుపురానివి

## పదవి విరమణ చేసిన స్పోర్ట్స్ అథారిటీ ఫిజియోథెరపిస్ట్ జావిద్

**సి కె న్యూస్ ప్రతినిధి:** స్పోర్ట్స్ అథారిటీలో ఫిజియోథెరపిస్ట్ గా జావిద్ ఎనలేని సేవలు అందజేశారని స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి అన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ లో దాదాపు 33 సంవత్సరాలు అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్ గా పనిచేసి సయ్యద్ హా ష్మీ హుస్సేన్ (జావిద్ )ఈరోజు పదవి విరమణ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఎండి సోనీ బాలాదేవి మాట్లాడుతూ, క్రీడాకారులకు కోచులకు స్పోర్ట్స్ సిబ్బందికే కాక ఎంతోమందికి తన సేవలు అందజేసిన జావిద్ రిటైర్డ్ కావడం తెలంగాణ క్రీడా శాఖ కు మాత్రమే కాకుండా క్రీడాభిమానులకు ఎంతో వెలితి కలిగిస్తోందని అన్నారు.

ఎన్నెన్నో టోర్నమెంట్లో క్రీడాకారులకు ఫిజియోథెరపీ సేవలు అందజేసిన జావిద్ అభినందనీయుడని ఆమె అన్నారు.

భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు తమ సేవలు అందజేయాలని ఆమె ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్,సుజాత, అసిస్టెంట్ డైరెక్టర్లు కే.ఆర్ బఠార్ కళ్యాణి పిఆర్ఓ కాలేరు సురేష్ స్టేడియం డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే



- సామినేని రామారావు హత్య బాధాకరం
- కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం దారుణం
- హత్యా రాజకీయాలు చేసేది ఎవరో అందరికీ తెలుసు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,శాసమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** సామినేని రామారావు హత్య చాలా బాధాకరమని నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు లు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత చరిత్ర చూసుకుంటే కాంగ్రెస్ ఎప్పుడూ హింసా రాజకీయాలను ప్రేరేపించడం ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టలేదని విచారణ పూర్తికాకుండానే కాంగ్రెస్సే హత్య చేసిందని కొంత మంది రాజకీయ నాయకులు ఆరోపణలు చేయడం వారి కుటిల బుద్ధికి నిదర్శనం అని అన్నారు. హత్య జరిగిన సంఘటన తెలియగానే డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖండించి హుటాహుటిన పోలీస్ అధికారులకు విచారణ నిమిత్తం ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలియజేశారు.

పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కామెంట్స్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఖమ్మం

ఈరోజు పాతర్లపాడు లో జరిగిన హత్యను కాంగ్రెస్ పార్టీకి ఆపాదించాలని చూస్తున్న సిపిఎం నాయకుల వైఖరి బాధాకరం వారి వైఖరిని ఖండిస్తున్నాం...

పచ్చ కామెర్ల వచ్చిన వారికి లోకం అంతా పచ్చగా ఉంటుందని అన్నట్లు... హత్య రాజకీయాలు చేసేది ఎవరు ఏమిటి అనేది ఒక్కసారి గత చరిత్ర చూస్తే గోకినేపల్లి, తెల్లారిపల్లి ఈ జిల్లాలో జరిగిన అనేక ఘటనలు చూస్తే ఎవరు హత్య రాజకీయాలు చేస్తున్నారని ఇట్టే తెలిసిపోతుంది...

ఆ పార్టీ పెద్దలు జరిగిన ఘటనను కావాలని పక్కదారి పట్టించడం చేస్తున్నారు

జరిగిన ఘటన పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆ చర్యను ఖండిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటాం అంటూ దోషులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు ..

వెంటనే పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పోలీస్ వారిని క్లూస్ టీం, స్నిపర్ డాగ్స్ రంగంలోకి దింపారు...

కానీ కాంగ్రెస్ పార్టీ ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోతుంది అని ఇలాంటి చర్యలకు దిగింది అని సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్ విమర్శలు చేయడం శోచనీయం...

ఇలాంటి చర్యల వెనుక భట్టి విక్రమార్క ఉండటం వలనే జరుగుతున్నాయి అని చెప్పడం మరి అత్యంత బాధాకరం..

వారు ఇలాంటి మాటలు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే హింస గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు...

హింస అనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతానికి వ్యతిరేకం...

అది జిల్లా ప్రజలందరికీ తెలుసు...

ఈరోజు పాతర్లపాడు లో జరిగిన హత్యకు కాంగ్రెస్ పార్టీకి గాని అక్కడ లోకల్ నాయకులకు గాని ఎటువంటి సంబంధం లేదు

దోషులు ఎవరైనా ఎంతటి వారైనా అతిత్వరలోనే పట్టుకొని శిక్ష పడే విధముగా చూస్తామని ఆ విధముగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం...

గతంలో వేరే గ్రామం లో జరిగిన హత్య,ఈ హత్య కాంగ్రెస్ పార్టీ చేసింది అని చెపుతున్నారు వారు ఏదైతే చెప్పారో గతంలో హత్య జరిగింది అని ఆ గ్రామంలో కూడా సిపిఎం వారు ఎంతటి భయభ్రాంతులకు గురిచేసినా అక్కడ కూడా మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇచ్చి ప్రజలు మీ అబద్ధపు మాటలను,మీ ద్వంద చర్యలను వ్యతిరేకించారు..

ఇక్కడ కూడా అలాంటి విధంగానే ఉంటుంది కొద్ది రోజుల్లోనే ఆ దోషులను పట్టుకొని శిక్షించే విధంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుంది

దయచేసి రాజకీయాలను శవరాజకీయాలుగా మార్చొదని..

భవిష్యత్ లో ఇలాంటి శవ రాజకీయాలను ఎవరు ప్రోత్సహించోదని మీడియా ద్వారా వారిని కోరుతున్నాము

పోట్ల నాగేశ్వరరావు కామెంట్స్

ఈ జిల్లాలో హింస తోనే రాజకీయాలు చేసిన పార్టీలు కొన్ని ఉన్నాయి...

హింస తోనే ఎదైనా సాధించవచ్చు అని పార్టీలు అనేక ప్రాంతాల్లో ఉన్నాయి...

హింసను నమ్మిన ఆ సీపీఎం పార్టీ వారే హింసకు పాల్పడ్డారు తప్పా..

సమాజానికి కలుసితం చేయాలని మరే పార్టీ చూడలేదు...

సిపిఎం పార్టీ తప్పించి మరే పార్టీ కూడా హింసను ప్రోత్సహించదు...

42 ఏళ్లుగా నేను జిల్లా రాజకీయాలు చూస్తున్నా వారితోనే ప్రారంభమైన హింసా రాజకీయాలు వారితోనే అంతం అయ్యాయి అని అనిపిస్తుంది ప్రస్తుత రాజకీయాలు చూస్తే తెలుస్తుంది...

కేవలం వీరు వారు మనుగడ కోసమే ఇలాంటి పనులు చేస్తున్నారు..నిర్మాణాత్మక పాత్ర పోషించలేకపోతున్నారు...

ఈ రకమైన పరిస్తితుల్లో ప్రశాంతంగా ఉన్న జిల్లాలో ఈ తరహా ఘటనలు ఎప్పుడో మర్చిపోయాం....

వ్యక్తిగత ఘటనలను,ఎటువంటి ఆధారాలను లేని విషయంలో దోషులు ఇంకా దొరకని ఈ ఘటనలో రాజకీయ ఆరోపణలు చేయడం చాలా పెద్ద దుర్మార్గమైన రాజకీయ చర్య.

వారు ముందుగానే ఊహించుకొని ఎవరి మీద దుమ్మెతి పోస్తే వారికి రాజకీయ ప్రయోజనం వస్తుంది అని చేసే ఆరోపణలు ఇది రాజకీయాల్లో మంచి పద్ధతి కాదు....

నిజానిజాలు బయటకు వచ్చే అంతవరకు వారికి ఓపిక ఉండాలి

భట్టి ఎక్కడ కూడా హింసను ప్రోత్సహించరూ...

భట్టి గాంధేయ వాదంలో రాజకీయాలు చేస్తున్నారు..

భట్టి పై ఇలాంటి ఆరోపణలు చేయడం అని వారు చేసిన విమర్శలు విరమించుకోవాలి...

ఎంత తొందరపడి నిజం తెలిసిన రోజున వారు వెనుకకు తీసుకోలేని ఆరోపణలు చేశారు ఈ రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తి మీద ఆరోపణలు చేయడం సరైంది కాదు..

మీరందరూ సమయవనం పాటించండి పోలీస్ లు వారి పని వారిచేస్తున్నారు కచ్చితంగా దోషులను బయటకు తీస్తారు అప్పటి వరకు మీరు తొందరపడి ఆరోపణలు చేయరాదు...

ఈ హత్యలో రాజకీయ పరమైన అంశాలు ఉన్నాయా లేదా అనేది కూడా %ఎజూఎ% పార్టీ వారు పరిశీలన చేశారా లేదా చేస్తే వారు నిజంగా ఇలాంటి ఆరోపణలు చేసే వారు కాదేమో...

మీలాంటి పార్టీ ఇలాంటి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) అక్టోబర్ 31**, స్వర్గీయ మాజీ మొదటి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఇల్లందు టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య పాల్గొని ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యనికి ముందు వారి కుటుంబం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్రం రావడంలో ముఖ్యపాత్ర పోషించారు అని వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించారు. స్వాతంత్ర్య అనంతరం దేశంలో ఎన్నో ప్రాజెక్టులు తీసుకొచ్చారు దేశంలో గరీబీ హటావో అనే నినాదంతో పేద బడుగు బలహీన వర్గాలను పై తేవాలని సమాజంలో వారికి గుర్తింపు రావాలని ఎంతో కృషి చేసినటువంటి నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు .

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ మండల అధ్యక్షుడు పులి సైదులు,సుదర్శన్ కోరి,జాఫర్,మార్కెట్ యార్డ్ చైర్మన్ బానోత్ రాంబాబు,దమ్మలపాటి వెంకటేశ్వరావు, ఎస్.కె జానీ, బడుగు సంబ మూర్తి , బొల్ల సూర్యం,మండల రాము,ఎట్టి హరి కృష్ణ, ఆరేం కిరణ్, పరే శ్రీను,యదలపల్లి అనసూర్య,గాలిపల్లి స్వరూప,కమలమ్మ , సలీం,అంకెపక నవీన్, అజమ్,యాకుబ్, సాతెళ్ల గిరి,వచ్చా వెంకన్న,ఐ ఎన్ టి యు సి ఇమామ్, చల్ల శ్రీనివాస్,పందిళ్ళ వెంకన్న,చిన్న శ్రీను,కమల్ కుమార్ కోరి,తదితరులు పాల్గొన్నారు

# టేకులపల్లి లో ఏఐటీయూసీ 106 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్), అక్టోబర్ 31**, టేకులపల్లి మండలం కేంద్రంలో ఏఐటీయూసీ 106 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ జెండా ఎగరవేశారు , కేక్ కట్ చేశారు . ఈ సందర్భంగా రామ్ చందర్ మాట్లాడుతూ 106 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన సంఘం ఏఐటియుసి ఆనాడు వేట్టి చాకిరికి దోపిడీకి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం ఆనాడు ఐక్యంగా బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీగా లాజపతిరాయ్. ఎంఎన్ జోషి నాయకత్వంలో మొదటి మహాసభ జరిగింది. ఆనాటినుండి నేటి వరకు ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించుకొని కార్మికులకు పని గంటలు. వేతన ఒప్పందం. రక్షణ. ఇన్సూరెన్స్. పిఎఫ్ గ్రాడ్యుయేట్. ప్రమాద భీమా పథకం. పెన్షన్ స్కీం ఇలా అనేక కార్మిక చట్టాలను సాధించుకున్న చరిత్ర ఏఐటియుసిది అన్నారు. సుదీర్ఘ పోరాటాలు చరిత్రలు కలిగిన ఏఐటీయూసీలో ఉండడం గర్వ కారణం అన్నారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు చట్టాలను చేయాలని చూస్తుందని దీనిని కార్మికులు ఐక్యంగా ఇతనించాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయగలరని కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జోగా నాగేంద్రబాబు తేజావత్ మధు ఈసం నరేష్ జాటోత్ భోజ్య గుగులోత్ సోనీ చింత దేవమ్మ అరుణ భారతి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

